


## పెద్ద ఛానల్ ఓనర్ రూమ్ బుక్ చేస్తానన్నాడు: వరలక్ష్మి శరత్‌కుమార్


2018 నుంచి మీటూ ఉద్యమం ఊపందుకుంది. అదే సమయంలో అన్ని సినీపరిశ్రమల్లో నటీమణులు తమకు ఎదురైన వేధింపుల గురించి ఓపెనయ్యారు. వరలక్ష్మి శరత్ కుమార్ తనకు ఎదురైన వేధింపుల గురించి ఎంతో ధైర్యంగా మీటూ వేధికగా తన గళం విప్పారు. సౌత్ సినీపరిశ్రమ నుంచి ధైర్యంగా మొదటిసారి మీటూ వేదికకు వచ్చిన నటిగా వరలక్ష్మి పేరు ప్రముఖంగా హైలైట్ అయింది. ఒక పెద్ద మీడియా చానెల్ అధినేత తనతో తప్పుగా వ్యవహరించారని అప్పట్లో వరలక్ష్మి ఆరోపించారు. అంతేకాదు.. అతడిపై పోలీస్ కేసు కూడా ఫైల్ చేసారు.  ఇప్పుడు మరోసారి ఇదే విషయాన్ని ప్రముఖ తెలుగు యూట్యూబ్ చానెల్ హోస్ట్, జర్నలిస్ట్ ప్రభుతో మాట్లాడుతూ మరోసారి స్పష్టంగా తన విషయంలో జరిగిన నాటి సంగతిని రివీల్ చేసారు. ఒక ప్రాజెక్ట్ విషయమై మాట్లాడేందుకు పెద్ద చానెల్ యజమాని తన ఇంటికి వచ్చారని, ఆ తర్వాత ప్రాజెక్ట్ గురించి అంతా బాగానే మాట్లాడుకున్నామని వరలక్ష్మి తెలిపారు. అతడు వెళ్లేటప్పుడు నెక్ట్స్ ఎప్పుడు కలుద్దాం? అని అడిగాడు. దేనికోసం అని ప్రశ్నించాను... ఫర్దర్ (ఇతర) విషయాలు మాట్లాడటానికి కలుద్దామని అన్నాడు.. మీరు బ్యాడ్ మూడ్ లో ఉన్నారు.. తర్వాత మాట్లాడతాను అని అతడు అన్నారు. రూమ్ బుక్ చేస్తానని కూడా అన్నాడు.. అని వరలక్ష్మి తెలిపారు.  అతడు నా ఇంటికే వచ్చి ఇలా అన్నాడు. అందుకే వెంటనే నేను కేస్ ఫైల్ చేసాను. నా ఇంటికే వచ్చి అంత పెద్ద ఫ్యామిలీ అమ్మాయితోనే ఇలా ప్రవర్తించాడు. సాధారణ అమ్మాయిలతో అతడు ఎలా ప్రవర్తిస్తున్నాడో అనిపించింది. అందుకే వెంటనే నేను నడిపిస్తున్న %-%సేవ్ శక్తి%-% అనే ఎన్జీవో ద్వారా అతడిపై కేస్ ఫైల్ చేసాను అని వరలక్ష్మి నాటి విషయాన్ని స్పష్టంగా వెల్లడించారు. శరత్ కుమార్ అంత పెద్ద నటుడి కుమార్తెకే ఇలా జరిగింది? అంటే ఇతర నటీమణుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలి... అని హోస్ట్ వ్యాఖ్యానించగా, తాను ఈ విషయంలో కలత చెందానని వరలక్ష్మి అన్నారు. నటిగా కెరీర్‌లో ఇలాంటివి ఎన్నో ఎదురయ్యాయి. చాలా ప్రాజెక్టులు వదులుకున్నానని వరలక్ష్మి వెల్లడించారు. అయితే ఎన్ని తిరస్కరణలు ఉన్నా కానీ, ఇప్పటికీ వరలక్ష్మి శరత్ కుమార్ కెరీర్ పరంగా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ రంగంలో క్యారెక్టర్ ఉండడమే క్యారెక్టర్ బ్యాడ్ అన్నట్టుగా ప్రచారం జరుగుతుందన్న చర్చా ఆ ఇద్దరి మధ్యా సాగింది.

## అందాల జలకన్య

కన్నడ మూవీ శంకర్ ఐపీఎస్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ కేథరిన్ తెర్సా. ఈ అమ్మడు కన్నడం తో పాటు తెలుగు మరియు తమిళం భాషల్లో కూడా సినిమాలు చేసి మంచి గుర్తింపును దక్కించుకుంది. టాలీవుడ్ లో ఎన్నో సినిమాల్లో నటించిన ఈ అమ్మడికి ఇప్పటికి కూడా మంచి క్రేజ్ ఉంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా కూడా ఈ అమ్మడు ఇంకా ఏదో ఒక భాష లో సినిమాలు చేస్తూ కెరీర్ ను నెట్టుకు వస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక హీరోయిన్ పదేళ్ల పాటు సినిమా ఇండస్ట్రీలో కొనసాగడం అంటే మామూలు విషయం కాదు. ఈ అమ్మడి అందమే ఇన్నాళ్ల ఇండస్ట్రీ జర్నీకి కారణం అని చెప్పుకోవచ్చు.  రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకునే ఈ అమ్మడు మరోసారి తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈసారి జలకన్య వేషంలో కన్నుల విందు చేసింది. స్విమ్మింగ్ పూల్ లో ఈ అమ్మడు స్విమ్ చేస్తూ కనిపించింది.  తడిసిన అందాలతో కేథరిన్ తెర్సా ఫోటోలకు ఇచ్చిన ఫోజ్ లకు కుర్రకారు ఫిదా అవుతున్నారు. మొదటి సినిమాతో పోల్చితే కేథరిన్ ఇప్పుడు ఇంకాస్త అందంగా ఆకర్షణీయంగా తయారు అయ్యిందని, వయసు పెరుగుతున్నా కొద్ది ఈ అమ్మడి అందం పెరగడం విడ్డూరంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే... తెలుగు లో ఈ మధ్య కాలంలో వరల్డ్ ఫేమస్ లవర్, భళా తందానా, బింబిసార, మాచర్ల నియోజకవర్గం సినిమాలతో పాటు పలు సినిమాల్లో ముఖ్య పాత్రల్లో నటించడంతో పాటు కొన్ని సినిమాల్లో ఐటం సాంగ్స్ ని కూడా చేసింది.





## ఆఫ్టర్ కల్కి అమ్మడు బిజీ అవ్వడం ఫిక్స్..!

బాలీవుడ్ లో ఎంతమంది హీరోయిన్స్ ఉన్నా కొత్తగా ఎంతమంది హీరోయిన్స్ వచ్చినా అక్కడ స్టార్ హీరోయిన్ అందాల భామ దీపికా పదుకొనెకు ఉన్న క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గదు. ప్రియాంక చోప్రా కి ఈక్వల్ రేంజ్ ఇమేజ్ తెచ్చుకున్న దీపికా ఆమె వెళ్లినట్టుగా బాలీవుడ్ ను వదిలి వెళ్లలేదు. అందుకే దీపికాకు ఇప్పటికీ బాలీవుడ్ లో టాప్ ప్లేస్ కొనసాగుతుంది. స్టార్ సినిమాలతో పాటు దీపిక చేసే ప్రయోగాలు కూడా ఆమె ఫాం కొనసాగించేలా చేస్తున్నాయి.   అయితే ఇన్నేళ్ల కెరీర్ లో దీపికా తొలిసారి తెలుగు సినిమాకు సైన్ చేసింది. నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో వస్తున్న కల్కి 2898 ఏడి సినిమాలో దీపిక ఫిమేల్ లీడ్ గా చేస్తుంది. దీపిక ని తీసుకోవడంతో కల్కి రేంజ్ మరింత పెరిగింది. సినిమాలో దీపిక పాత్ర ఏంటి అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ కొనసాగుతుంది. అయితే అంతకుముందు తెలుగు ఆఫర్ వస్తే చాలా తేలికగా తీసుకున్న దీపికా ప్రస్తుతం టాలీవుడ్ సినిమాలు నేషనల్ వైడ్ గా చేస్తున్న హడావిడి చూసి కల్కికి సైన్ చేసింది.  అదీగాక ఈ సినిమాను 500 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించడం తో హాలీవుడ్ రేంజ్ సినిమా అని ఊహించి ఓకే చెప్పింది. దీపిక పదుకొనె కెరీర్ లో మొదటి తెలుగు సినిమాగా కల్కి వస్తుంది. అయితే ఈ సినిమా హిట్ పడితే మాత్రం దీపికకు తెలుగులో వరుస అవకాశాలు వచ్చే ఛాన్స్ ఉంది. అమ్మడు కూడా తను అడిగినంత రెమ్యునరేషన్ ఇస్తే టాలీవుడ్ లో చేసేందుకు రెడీ అనేస్తుంది. కల్కి సూపర్ హిట్ పడితే దీపికా వరుస తెలుగు సినిమాలు చేసే అవకాశం ఉంటుంది. బాలీవుడ్ సినిమాలే చేసినా తెలుగు ఆడియన్స్ లో కూడా దీపిక ఫ్యాన్స్ ఉన్నారు. కల్కి తో ఆమెను తెలుగు తెర మీద చూసి సర్ ప్రైజ్ అవుతారు. ఆ తర్వాత ఇక్కడ హీరోయిన్ గా కొనసాగితే మాత్రం దీపికాకు టాలీవుడ్ టాప్ చెయిర్ కట్టబెట్టేస్తారని చెప్పొచ్చు. దీపిక ఈ ఇయర్ హృతిక్ రోషన్ ఫైటర్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్ లో కూడా కాంపిటీషన్ పెరిగిపోవడంతో తనకు వచ్చే టాలీవుడ్ ఆఫర్లకు నో చెప్పే ఛాన్స్ లేదు. సో దీపిక రాబోయే కాలంలో తెలుగులో మరిన్ని సినిమాలు చేయాలని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com